RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440



RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 2 | 19- 3 - 2024 మంగళవారం | పేజీలు : 6 | వెల.4/-

- 21 రోజులు సాగనున్న బస్సు యాత్ర
- ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకూ
- ఉదయం జనంతో ముఖాముఖి
- మధ్యాహ్నం వేళ బహిరంగ సభ
- 55 రోజుల ప్రచార ప్రణాళిక రెడీ
- ప్రతి లోక్‌సభ స్థానంలో ఒక సభ ఏర్పాటు
- అయిదేండ్ల పాలనలో సంక్షేమంపై వివరణ
- అభివృద్ధికి పునాదులకు ప్రజలతో చర్చ
- కోఆర్డినేషన్ సభ్యులతో భేటీ అనంతరం కార్యాచరణ వెల్లడి



# బస్సు యాత్రతో మేము సిద్ధం

## జనం చెంతకు జగన్


ఏపీలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార శంఖారావంలో మరో అంకం ప్రారంభం కానుంది. సిద్ధం పేరిట జన సునామీ సృష్టించిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇక మేమంతా సిద్ధం పేరిట 21 రోజులు బస్సు యాత్ర నిర్వహిం చేందుకు రంగం సిద్ధం చేశరు. ఎన్నికల పోలింగ్ తేదీ ఆల స్యమవడంతో సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 'మేమంతా సిద్ధం' పేరుతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రను చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

### ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం దాకా..

ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు ఈ నెల 27 నుంచి 20 రోజుల పాటు బస్సు యాత్ర నిర్వహిస్తారు. ఈ యాత్ర దాదాపు అన్ని నియోజకవర్గాల మీదుగా సాగుతుందని వైసీపీ వర్గాలు వెల్లడించాయి. ఈ యాత్రలో ఈ ఐదేళ్లలో తాము చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిం చనున్నారు. ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకోను న్నారు. ప్రతీరోజూ ఒక బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్లు తెలిసింది. ఉదయం జనంతో ముఖాముఖి మధ్యాహ్నం భారీ బహిరంగ సభ నిర్వహించా లని భావిస్తున్నారు.

### రీజనల్ కో ఆర్డినేటర్లతో జగన్ భేటీ

ఎన్నికల కార్యచరణను రూపొందించడానికి సోమవారం వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లతో భేటీ కానున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీల కూటమి బండారాల్ని ప్రజల ముందు ఉంచేలా కార్యచరణకు రూపకల్పన చేస్తున్నారు, జిల్లాల వారీగా పరిస్థితులపై కూడా చర్చించే అవకాశం కని పిస్తోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం, పోలింగ్‌కు మరో 55 రోజులు ఉండడంతో వచ్చే రోజుల్లో వీలైనంతవ రకు ప్రజల మధ్యనే ఉండేందుకు సీఎం జగన్ సన్నాహాలు చేసుకుంటున్నట్టు సమాచారం.





# అరెస్ట్ అక్రమం

## సుప్రీం కోర్టులో కవిత పిటిషన్

- సుప్రీం విచారణ చేస్తుండగానే ఈడీ చర్యలు
- ఇది కోర్టు ధిక్కరణే అంటూ సవాల్
- ప్రతివాదిగా ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్
- రేపు విచారణ చేపట్టనున్న సుప్రీంకోర్టు

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తనను ఈడీ అక్రమంగా అరెస్ట్ చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టులో సోమవారం రిట్ పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ జరుగు తుండగానే.. తనను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థ కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు భావించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతివాదిగా ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ ను చేర్చారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది ఆన్‌లైన్‌లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టనున్నట్టు తెలుస్తోంది.

# ఈసీ వేటు!

- ఆరు రాష్ట్రాల అధికారులపై చర్యలు
- హోంశాఖ కార్యదర్శుల తొలగింపు
- ఎన్నికల వేళ ఈసీ ఆదేశాలు
- మిజోరం, హిమాచల్ ప్రదేశ్ పరిపాలన కార్యదర్శిపై వేటు
- ముంబయి మనిసిపల్ కమిషనర్లు, అదనపు డిప్యూటీ కమిషనర్లు సైతం ఇంటికే
- పశ్చిమ బెంగాల్ డీజీపీపై వేలాడుతున్న ట్రాన్స్ ఫర్ కత్తి




లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి ఆరు రాష్ట్రాల్లో హోంశాఖ కార్యదర్శులను తొలగిస్తూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, మిజోరం, హిమాచల్ ప్రదేశ్‌లోని సాధారణ పరిపాలనా విభాగం కార్యదర్శిని కూడా తొలగించింది. పశ్చిమ బెంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (డీజీపీ)ని తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అలాగే బృహన్ ముంబై మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్, అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను కూడా తొలగించింది.

## హిట్ అండ్ రన్ కేసు

# రీ ఓపెన్!



- మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడిపై కేసు
- జూబ్లీహిల్స్ పోలీసుల చర్యలు వేగవంతం
- ఈ ప్రమాదంలో రెండేళ్ల బాలుడి మృతి
- కారు ఎమ్మెల్యే షకీల్ కుమారుడిగా గుర్తింపు
- విదేశాలకు పారిపోయిన తండ్రీ కొడుకులు

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో హిట్ అండ్ రన్ కేసును పోలీసులు రీఓపెన్ చేశారు. 2022లో మార్చ్ 17న రోడ్ నెంబర్ 45లో ఈ రోడ్డుప్రమాదం జరి గింది. ఈ ప్రమాదంలో రోడ్డు దాటుతున్న రెండేళ్ల బాలుడిపై నుంచి వేగంగా ఓ కారు దూసుకెళ్లింది. అయితే.. ఢీకొట్టిన కారు మాజీ ఎమ్మెల్యే షకీల్ చెందినదిగా అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. మీర్జా ఇన్‌ఫ్రా పేరుతో కారు రిజిస్ట్రేషన్ అయినట్లు పోలీసులు గుర్తించారు. కానీ, ఈ హిట్ అండ్ రన్ కేసుకు సంబంధించి షకీల్‌పై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రోడ్డుపై బెలూన్స్ అమ్ముకొనే కుటుంబం రోడ్డు దాడుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దుర్గం చెరువు నుంచి వేగంగా వస్తున్న కారు రోడ్ నంబర్ 45 డివైడర్‌ను ఎక్కి.. చెట్టును ఢీకొట్టింది. అదే సమయంలో రోడ్డు దాటుతున్న బెలూన్స్ అమ్ముకునే కుటుంబంపైకి దూసుకెళ్లింది.

### ఇప్పటికే ర్యాష్ డ్రైవింగ్ కేసు..

బీఆర్ఎస్ బోధన్ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సోహైల్ ప్రజా భవన్ వద్ద 2023లో డిసెంబర్ 24న అర్ధరాత్రి కారుతో బీభత్సం సృష్టించిన కేసు నడుస్తోంది. పంజాగుట్ట ప్రజాభవన్ సమీపంలో ప్రమాదం జరగడంతో కానిస్టేబుళ్లు సోహైల్‌ను పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇంతలో మాజీ ఎమ్మెల్యే షకీల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. అయితే.. పోలీస్ స్టేషన్‌లో ఏం జరిగిందో కానీ.. సోహైల్‌కు బదులు షకీల్ ఇంట్లో ఉన్న పనిమనిషిని పోలీసులు ఈ కేసులో ఇరికించారు. సీన్ కట్ చేస్తే ఎమ్మెల్యే. ఆయన కుమారుడు విదేశాలకు వెళ్లారు. ఈ కేసులో సీఐ, నైట్ డ్యూటీ ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్ల పాత్రపై పోలీసు అధికారులు విచారణ చేపట్టారు. ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు ఇద్దర్ని సస్పెండ్ కూడా చేశారు.

# ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుద్ది

- సూర్యాపేటలో ఎండుతున్న పంటలు
- కాంగ్రెస్ వచ్చింది పంట తగులబెట్టే దుస్థితి తెచ్చింది
- పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

బీఆర్ఎస్ పార్టీని అప్రతిష్ఠపాలు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని , కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజక వర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన వరి, మిరప తోటలను రైతులతో కలిసి సోమ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ.. కేసీఆర్ పాలనలో 10 సంవత్సరాల్లో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చామ న్నారు. కాంగ్రెస్ వచ్చిన కొద్ది నెలల్లోనే రైతులు పంటలు తగలపెట్టుకునే దీన స్థితికి తీసుకొ చ్చారని మండిపడ్డారు. ఎండిపోయిన వరి రైతులకు ఎకరాకు రూ.50వేలు, మిరప రైతులకు రూ.80వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఆ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఉద్యమిస్తామన్నారు.



# గవర్నర్ పదవికి తమిళిసై రాజీనామా

- మళ్లీ క్రియాశీల రాజకీయాలలో తమిళ నేత
- తమిళనాడు నుంచి లోక్ సభకు పోటీకి రెడీ
- గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా సేవలు
- రెండు ఎంపీ ఎన్నికల్లో... రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి
- మరో సారి అదృష్టానికి తమిళసై పరీక్ష



తెలంగాణ గవర్నర్ తమిళిసై రాజీనామా చేశారు. రాష్ట్రపతికి రాజీనామా లేఖను తమిళిసై పంపారు. తెలంగాణ, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా తమిళిసై కొనసాగుతున్నారు. ఇటు తెలంగాణ గవర్నర్ గా, అటు పుదుచ్చేరి లెఫినెంట్ గవర్నర్ కొనసాగుతున్న ఆమె, రెండు పదవులకు రాజీనామా చేసినట్లు సోమవారం ప్రకటించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తమిళిసై సౌందరరాజన్ తమిళనాడు నుంచి పోటీ చేసే ఆలోచనతోనే తమిళిసై సౌందరరాజన్ తన పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు.

### లోక్‌సభ బరిలోకి.. సై

చెన్నై సెంట్రల్ నుంచి బీజేపీ ఎంపీ టికెట్ ఇవ్వనున్నట్లు సమాచారం. కన్యాకుమారి.. తమిళిసై సొంత జిల్లా.. పైగా కన్యాకుమారి, తిరునల్వేలి, చెన్నై సెంట్రల్ స్థానాల్లో ఒక స్థానం నుంచి ఏదో ఒక స్థానంలో తమిళిసై పోటీ చేయనున్నారు.

ఈ మేరకే ఆమె రాజీనామా చేసినట్లు సమాచారం. కన్యాకుమారి తమిళిసై సొంత జిల్లా. కన్యాకుమారి, తిరునల్వేలిలో నాడార్ ఓటు బ్యాంక్ ఎక్కువగా ఉండటంతో.. ఈ రెండింటిలో ఏదొక స్థానం నుంచే పోటీ చేస్తారని వార్తలొస్తున్నాయి. ఢిల్లీ పెద్దలతో దీనిపై చర్చించాకే ఆమె రాజీనామా పై ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

### ఓడిన చోటే గెలవాలనే లక్ష్యం

గతంలో తమిళనాడు నుంచి లోక్‌సభ ఎన్నికల్లో రెండుసార్లు ఓటమి పాలయ్యారు. 2009లో తొలిసారి చెన్నై నార్త్ నుంచి పోటీ చేసిన ఆమె 2019లో తూత్తుకుడి నుంచి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేశారు. అంతకముందు 20 ఏళ్లకు పై నుంచే రాజకీయాల్లో ఉన్న తమిళిసై సౌందర రాజన్.. బీజేపీలో క్రియాశీలకంగా పనిచేశారు. 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేశారు. కానీ ప్రజలు ఆదరించలేదు. అయితే, ఆమె పార్టీకి చేసిన సేవలను గుర్తించిన బీజేపీ నాయకత్వం ఆమెను తమిళనాడు గవర్నర్‌గా నియమించింది. అలాగే పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులై అదనపు బాధ్యతలు అప్పగించింది. తమిళిసై సౌందర రాజన్ తండ్రి కాంగ్రెస్ పార్టీ. అయితే తమిళిసై సౌందర రాజన్ బీజేపీలో చేరారు. తమిళనాడులో బీజేపీని బలోపేతం చేసేందుకు తమిళిసై సౌందర రాజన్ తీవ్రంగా శ్రమించారు.



# విజయం ఏక పక్షం

- రష్యా అధ్యక్షుడిగా అయిదో సారి ఎన్నిక
- 88 శాతం ఓట్లతో తిరుగులేని నేత
- డిపాజిట్లు కూడా దక్కించుకోని విపక్షాలు
- దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన పుతిన్

రష్యా అధికారం మళ్లీ వ్లాదిమిర్ పుతిన్ చేతుల్లోకి వచ్చింది. మరోసారి రష్యాను పుతిన్ పాలించనున్నారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో పుతిన్ రికార్డు విజయం సాధించారు. దాదాపు 88 శాతం ఓట్లు సాధించి అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్ మరోసారి తిరుగులేని విజయాన్ని నమోదు చేశారు. ఆయన అధ్యక్షుడిగా ఇది అయిదోసారి. 2030 వరకు అధ్యక్షుడిగా కొనసాగుతారు. 1999లో రష్యాలో అధికార పగ్గాలను వ్లాదిమిర్ పుతిన్‌కు అప్పగించారు. విజయం సాధించిన అనంతరం రష్యా ప్రజలకు, ఉక్రెయిన్‌లో పోరాడుతున్న సైనికులకు వ్లాదిమిర్ పుతిన్ కృతజ్ఞతలు తెలిపారు. రష్యాను బెదిరించడం గానీ, అణచివేయడం గానీ సాధ్యం కాదని ఆయన చెప్పారు. ఓటింగ్ ఫలితాలు తన నాయకత్వంపై రష్యా పౌరుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు. ఎలాంటి భయం లేకుండా, నిస్వార్థంగా దేశాన్ని కాపాడుతున్న రష్యా యోధులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# విచారణకు కేజ్రీవాల్ గైర్హాజర్

- జల్ బోర్డు లో అవకతవకలు
- ఢిల్లీ సీఎంకు సమన్లు
- మండిపడ్డ అప్
- ఎన్నికల ముందు బీజేపీ కుట్ర అంటూ ఫైర్

దేశ రాజధానిలోని నీటి మండలి (జల్ బోర్డు)లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ క్రమం లోనే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు నేడు హాజరుకావాలని కోరుతూ, సమన్లు జారీ చేయగా విచారణకు ఆయన గైర్హాజరయ్యారు.ఈ కేసులో సోమవారం ఈడీ కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని సీఎం కు నిన్న సమన్లు జారీ చేశారు. అయితే, వీటిపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందిస్తూ నోటీసులు చట్టవ్యతిరేకమని ఆరోపించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలతో కేజ్రీవాల్‌ను టార్గెట్ చేసిందని దుయ్యబట్టింది. నేటి విచారణకు సీఎం హాజరుకారని తేల్చి చెప్పింది.





# పది పరీక్షల జాతర

ఏపీ, తెలంగాణలో పదో తరగతి పరీక్షలు సోమవాం ప్రారంభమయ్యాయి. ఈ రెండు రాష్ట్రాల్లో దాదాపు 11.31 లక్షల మంది పది విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కాగా.. అధికారులు సర్వ ఏర్పాట్లు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 6,149 పరీక్ష కేంద్రాల్లో పది విద్యార్థులతో పరీక్షల జాతర షురూ అయింది. అటు పోలీసులు పూర్తి బందోబస్తుతో పహారా కాస్తున్నారు. ఆర్టీసీ బస్సులు, కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులతో పరీక్ష కేంద్రాల్లో సందడి నెలకొంది.

- తెలంగాణలో 5.08లక్షల విద్యార్థులు
- ఏపీలో 6.23 లక్షల విద్యార్థులు
- 6,149 కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు
- ఆర్టీసీ బస్సులు కళకళ
- హైదరాబాద్ రద్దీని తట్టుకుని పరీక్షలకు బడిపిల్లలు పరుగులే పరుగులు

హైదరాబాద్ / విజయవాడ

### ఏపీలో సందడే సందడి

6 లక్షల మంది విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలకు తరలివెళ్లారు. పరీక్షల నిర్వహణ కోసం విద్యాశాఖ భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. వేసవిని దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారుల్ని, సిబ్బందిని ఆదేశించింది. అలాగే పదో తరగతి విద్యార్థులకు హాజరవుతున్న విద్యార్థులకు పలు సూచనలు కూడా చేసింది. రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు హాల్ టికెట్లను వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకుని ప్రింట్ అవుట్ తీసుకునే అవకాశం కల్పించారు. ఇలా డౌన్ లోడ్ చేసుకున్న హాల్ టికెట్లపై హెడ్మాస్టార్ల సంతకాలు లేకపోయినా విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 3473 కేంద్రాల్లో సోమవారం ఏకకాలంలో పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇందులో 6.23 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులతో పాటు గతంలో ఫెయిలై పరీక్ష రాస్తున్న మరో లక్ష మంది వరకూ పరీక్షలు రాస్తున్నారు. ఏపీలో 130 సమస్యాత్మక పరీక్షా కేంద్రాల్ని గుర్తించి సీసీ టీవీ కెమెరా వంటి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. మాల్ ప్రాక్టీస్ ను అరికట్టేందుకు రాష్ట్రంలో తొలిసారిగా పదో తరగతి ప్రశ్నాపత్రాలపై క్యూఆర్ కోడ్ ను ముద్రించారు. ఇన్విజిలేటర్లు, విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లతో పాటు మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా చర్యలు తీసుకున్నారు.

### తెలంగాణలోనూ..

టెన్త్ పరీక్షలు రాసేందుకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోగా.. పరీక్షా కేంద్రాలన్నీ జాతరను తలపించాయి. మొత్తం 5,08,385 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరు కానున్నారని అధికారుల అంచనా. మొత్తం 2,676 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతీ కేంద్రానికి ఒకరు చొప్పున మొత్తం 2,676 మంది చీఫ్ సూపరింటెండెంట్లను నియమించారు. ఈ పరీక్షలకు. సజావుగా నిర్వహించేందుకుగానూ 30 వేల మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా... 5 నిముషాల గండం తప్పించుకునేందుకు తమ పిల్లలను పరీక్ష కేంద్రానికి చేర్చేందుకు తల్లిదండ్రులు నానా ఆందోళనతో ఉరుకులు పరుగులు పెట్టారు. హైదరాబాద్ నగరంలో పది విద్యార్థులు ట్రాఫిక్ రద్దీని తట్టుకునేందుకు ఉదయం ఆరుగంటలకే పరీక్షలకు బయలుదేరటం విశేషం. నిర్వహణను సీసీ కెమరాల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. పరీక్షల్లో విద్యార్థులు ఎవరైనా కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. వారిని మిగిలిన పరీక్షలు రాయకుండా డిబార్ చేస్తామని ప్రకటించారు.



### పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్ష నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉపాధ్యాయులు, సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించిన నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించారు. విద్యార్థులు సహా , పరీక్షల సిబ్బంది ఎవరూ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలు తీసుకెళ్లడంపై నిషేధం విధించారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు హాల్ టికెట్, ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేల్ షార్ప్‌నర్, ఎరేజర్, జామెట్రీ పరికరాలు మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతి ఇచ్చారు.



## రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో

# మహా అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఓడపల్లి శాంతాదేవి నాగభూషణం దంపతుల 30వ పెళ్లి రోజు సందర్భంగా వారి అల్లుడు కూతురు పొల్కం ఇందు స్వాప్నీల్ లు జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ప్రజలు యువత వారి యొక్క పుట్టినరోజు,పెళ్లి రోజు వేడుకలు మరియు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలిని తీర్చి జరుపుకోవడం వల్ల భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా భాగస్వాములు అవుతున్నారని ప్రజలు వారి వారి గ్రామాలలో పట్టణాలలో నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాథలకు తోచినంత ఆహారాన్ని,ఎండాకాలం దృష్ట్యా నీటిని ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన



దాతలకు అమ్మ ఫౌండేషన్ టీం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పండుగ నరేష్,బింగి నరసింహులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# కుమ్మరి కార్పొరేషన్‌ను ఏర్పాటు చెయ్యాలి

### కుమ్మరి సంఘం యువజన నాయకులు సేవర్తి మధు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/యాదాద్రి భువనగిరి:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే అన్ని కులాలకు,కుల వృత్తి ల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలలో బీసీ కులాలలో కేవలం 14 కులాలకు ఏర్పాటు చేసినప్పటికి అందులో కుమ్మరి కులం లేకపోవడం దురదృష్టకరం అని యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం యువజన నాయకులు సేవర్తి మధు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతివృత్తిల ఆధారం పై జీవనం కొనసాగిస్తున్న కుమ్మరి కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.లేనియెడల కుమ్మరులు అంత ఏకం అయి రానున్న రోజులల లోపెద్ద ఎత్తున ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమం చేపడుతామని ప్రభుత్వం ను హెచ్చరిస్తున్నామన్నారు..

# గోశాలకు గ్రాసం వితరణ



మన సాక్షి గొంతుక/సుల్తానాబాద్

సుల్తానాబాద్ శ్రీ పెరిగిద్ద ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర గల శ్రీధర్మశాస్త్ర గోశాల లోని గోమాతలకు సుల్తానాబాద్ వాస్తవ్యులు శ్రీరామ ఆయిల్ స్టోర్ యజమాని పల్ల స్వర్ణలత రమేష్ గార్ల కుమార్తె అమూల్య పుట్టినరోజు సందర్భంగా ఒక వెయ్యి పదహారు రూపాయల గ్రాసం అందజేశారు ఈ కార్యక్రమంలో దాత కుమారుడు నితీష్ ,శ్రీధర్మశాస్త్ర గోశాల సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- పోస్టర్ ఆవిష్కరణ




మన సాక్షి గొంతుక/ సుల్తానాబాద్,

ఈనెల 20వ తేదీ బుధవారం రోజు జరిగే ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య నిపుణులతో ఉచిత దంత వైద్య శిబిరం, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు కాబట్టి దంతాలను రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చు అని 20వ తేదీ బుధవారం రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరిగే ఈ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రజలు, తల్లిదండ్రులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరా పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై మూడోసారి హ్యాట్రిక్‌గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం



- రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలుపే లక్ష్యంగా పనిచేస్తాము
- పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు ప్రకటించారు.

మన సాక్షి గొంతుక : చేవెళ్ల నియోజకవర్గం, మహేష్ గౌడ్ ప్రతినిధి

మాజీ ,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,శ్రీనగర్ కాలనీలోని నివాసంలో సోమవారం రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సబితా ఇంద్రారెడ్డి నివాసంలో ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారితో కలిసి జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ,ప్రకాష్ గౌడ్,,కాలే యాదయ్య,ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి, యెగ్గె మల్లేశం,దయనంద్ గుప్తా ,మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్,,మహేశ్వర్ రెడ్డి,డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి యువ నేత కార్తీక్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా ముక్తకంఠంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు.

## పెద్ద జాతర

# టెంకాయల వేలంపాట




- దేవాలయ కార్య నిర్వహణధికారి..

### జి. సుధాకర్

మన సాక్షి గొంతుక/కుల్కచర్ల:

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల పరిధిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాంబండ పుణ్యక్షేత్రంలో సదరు దేవస్థానంకు సంబందించిన పెద్ద జాతర టెంకాయల బహిరంగ వేలంపాటను దేవాలయ కార్య నిర్వహణధికారి జి. సుధాకర్, చైర్మన్ నర్సమ్మ రాములు,పాలక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద జాతర టెంకాయల వేలం పాటను కాశమోని మల్లేష్ తండ్రి సాయన్న గ్రామం బండ వెలికిచర్ల, కుల్కచర్ల మండలం,జిల్లా వికారాబాదు వారు రూపాయలు 5,71,000-/- అక్షరాల ఐదు లక్షల డెబ్బయి ఒక్క వేయి రూపాయలకు దక్కించుకున్నారు.

ఈ విషయాన్ని దేవాలయ కార్యనిర్వహణాధికారి జి. సుధాకర్, దేవాలయ చైర్మన్ జి.నర్సమ్మ, రాములు తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం జిల్లెలగూడ, బాలాపూర్ మండలం రంగారెడ్డి జిల్లా, కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, దేవాలయ అర్చకులు పాండు శర్మ, దశరథం, వివిధ గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల సరళి పరిశీలన

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల సరళిని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం (41) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.మొత్తం (6698) మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,అలాగే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాల్లో విద్యుత్,తాగునీరు, మరుగుదొడ్లు,తదితర సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.అదే విధంగా హెల్త్ క్యాంపులోని మందులను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు పరీక్షా కేంద్రాల వద్ద (144) సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు.అనంతరం సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.అలాగే రిజిస్టర్ లను తనిఖీ చేసి పేపర్ కౌంటింగ్,సంబంధిత వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను ఎస్కార్టుతో భద్రంగా తరలించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులను ఆయన ఆదేశించారు.ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# మునిసిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అభిగౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ కు నూతనంగా వచ్చిన జనగామ మునిసిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వర్లు ను ఎన్.ఎస్.యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ మర్యాదపూర్వకంగ కలిసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు అభీగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలాగా చూడాలని తెలిపామన్నారు.జనగామ లో ప్రజలకు ఉన్నటువంటి సమస్యలు రోడ్డు,మురికి కాలువలు లాంటి సమస్యలు ఏమున్న చొరవ తీసుకొని ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమం లో పాలకుర్తి నియోజకవర్గ నాయకులు రాజేందర్ నాయక్,జనగామ పట్టణ అధ్యక్షులు కార్తిక్,లింగాలఘనపురం మండల అధ్యక్షులు ధీరజ్ గౌడ్,పవన్ పాల్గొన్నారు.

# బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగాల వెంకన్న గౌడ్

మన సాక్షి గొంతుక /యాదాద్రి భువనగిరి జిల్లా/వలిగొండ

బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన నూతి శ్రీకాంత్ గౌడ్ నీ హైదరాబాద్ లోని తన నివాసంలో యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగాల వెంకన్న గౌడ్, ఓబిసి యాదాద్రి భువనగిరి జిల్లా కో ఆర్డినేటర్ మారగోని విష్ణు గౌడ్, లు సోమవారం ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో బొడిగే అరవింద్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం కాంగ్రెస్‌కి ఆయనే ఆశాకిరణం

- తుమ్మల తనయుడు యుగంధర్ సైతం పొలిటికల్ ఎంట్రీ
- ఎంపీ టికెట్ రేసులో తుమ్మల యుగంధర్
- రాజకీయ చతురత చానుక్యుడిలా ముద్ర
- కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం
- కాంగ్రెస్ యువ నాయకులు మంగీలాల్ చవాన్



మన సాక్షి గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఓర్పు, సహనం, పట్టుదల, ఆయన నైజం డబ్బుకు విలువ ఇవ్వని నాయకత్వానికి బలం ఇచ్చే నీతివంతమైన పాలన అభివృద్ధి ధ్యేయంగా నడిపించే జగన్నాథ రథచక్రం సారధి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువనేత డాక్టర్ తుమ్మల యుగంధర్ కి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని యువత కోరుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువతను ముందుండి నడిపించిన నాయకుడు తుమ్మల యుగంధర్, కాంగ్రెస్కు యువ రక్తం కావాలని యువత యుగంధర్ ని కోరుకుంటుందని యువత రాజకీయంలోకి రావాలంటే యుగంధర్ కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో,రాజకీయాల మీద ఆసక్తితోనే పేదలకు సేవ చేయాలనే మంచి మనసుతో ఈసారి
రాజకీయ చతురత చానుక్యుడి లా ముద్ర వేసుకొని సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన తుమ్మల నాగేశ్వరరావు తన వారసుల్ని ప్రత్యక్ష రాజకీయాల్లోకి దించేందుకు రంగం సిద్ధం అవుతోంది.

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సరైన వేదికని చర్చ ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య జరుగుతున్నది. ఈ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని చెబుతున్నారు.

రానున్న కాలంలో యువ నాయకత్వం వైపు జిల్లా ప్రజలు మొగ్గు చూపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ తరుణంలో జిల్లా ప్రజల నోట్లో నాలుకలా ఉన్న తుమ్మల తనయుడు యుగేందర్ సరైనోడు గా ద్వితీయ శ్రేణి నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది నలుగురు ముఖ్యమంత్రిల దగ్గర వివిధ శాఖలలో 17 ఏళ్లుగా మంత్రిగా పనిచేసిన అనుభవం కలిగిన తుమ్మల నాగేశ్వరరావు తనయుడికి కాంగ్రెస్ అధిష్టానం ఎంపీ టికెట్ ఇచ్చి ఆశీర్వదించాలని ఖమ్మం జిల్లా ప్రజలు యువత ఆశతో ఎదురుచూస్తున్నారు.

ఇప్పటివరకు ఆయన తండ్రి గెలుపు కోసం వెనుకుండి క్రియాశీల పాత్ర పోషించిన తుమ్మల యుగేందర్ ఇప్పుడు ప్రత్యేక రాజకీయంలోకి రావాలని ఉమ్మడి జిల్లా యావత్ ప్రజలు మరియు యువత కోరుకుంటున్నారని చర్చ నడుస్తోంది.

నీతి నిజాయితీ అంటే మనం రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజలమేనని ఆయన తండ్రి నమ్మిన సిద్ధాంతంతో తుమ్మల యుగేందర్ ఉన్నారని, రాజకీయంలోకి రావాలి అంటే యుగేందర్ కి టికెట్ ఇవ్వాలని ,రాజకీయాలలో పెద్దపీట వేయాలని, ఎన్ని కష్టాలు వచ్చినా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ విధేయుడిగా కట్టుబడి పని చేసి ప్రజల మన్ననలు పొందుతూ కాంగ్రెస్ కు మరో సింహం, ఖమ్మం కాంగ్రెస్ కి ఆయనే ఆశా కిరణం అయ్యారు.

అపర చాణక్యతను ప్రదర్శిస్తూ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ భవిష్యత్తు రాజకీయాలపై విజయం ఉన్న నేతగా ప్రజల్లో వెళ్తున్న వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు తనయుడుగా యుగేందర్ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుతూ ముందుకు వెళు న్నారు.

తుమ్మల నాగేశ్వరరావు అభివృద్ధి కోసం కష్టకాలంలో విధేయతతో పనిచేసిన అనుభవం కాంగ్రెస్ పార్టీ విజయ తీరాల వరకు పరుగులు పెడుతోంది.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు ఉంది, ఈ జిల్లా నుంచి ఎవరు పోటీ చేసిన గెలిచిన అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. లోక్సభ ఎన్నికలు వస్తున్న తరుణంలో ఈసారి కాంగ్రెస్లో ఖమ్మం ఎంపీ టికెట్ తుమ్మల యుగేందర్ కే ఇవ్వాలి అంటూ సోషల్ మీడియాలో, వివిధ పత్రికలలో,ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

సీనియర్ నేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ సైతం పొలిటికల్ ఎంట్రీ ఇవ్వడానికి ఉత్సాహంతో ఉన్నారు. ఖమ్మం ఎంపీగా పోటీ చేయడం ద్వారా రాజకీయ అరంగేట్రం ఆలోచనలో ఉన్నట్లు తుమ్మల అనుచరులు ప్రచారం జరుగుతోంది. గతంలో సత్తుపల్లి, ఖమ్మం, పాలేరు స్థానాల్లో తుమ్మల పోటీ చేసినప్పుడల్లా యుగంధర్ పార్టీ నేతలు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోను నేతలు కేడర్ను సమన్వయం చేసే బాధ్యతలని ఆయన దగ్గరుండి చూశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సైతం ఖమ్మం నియోజకవర్గం లో తుమ్మలకు భారీ మెజార్టీ రావడంతో యుగేందర్ కీలకంగానే వ్యవహరించారు. దీంతో యుగేందర్ విజయం నల్లేరుపై నడకే అని కార్యకర్తలు, ఖమ్మం జిల్లా ప్రజలు, యువత అంటున్నారు.

ఖమ్మం స్థానం నుంచి పోటీ చేస్తే తుమ్మల యుగేందర్ విజయం తథ్యమని ఆయన అనుచరుల ద్వారా సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ టికెట్ యుగేందర్ కి కేటాయించాలని ప్రజలకు యువకులకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలని ఖమ్మం జిల్లా యువత కోరుతున్నారు. యుగేందర్ అన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల యొక్క సమస్యలు ఎప్పటికప్పుడు చోహాన్ మరియు పోలూరి రమేష్ సూర్య కుమార్ ల ద్వారా తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూనే ఉన్నారు. దళిత గిరిజన వాడలో కలియ తిరుగుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అందరికీ అందుబాటులో ఉంటున్నారని దళిత గిరిజన యువతీ యువకులకు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మేలు జరగాలంటే యువనేత ఆపద్బాంధవుడు అయిన తుమ్మల యుగేందర్ అన్నకి జిల్లా పార్లమెంట్ టికెట్ కేటాయించాలని జిల్లా ప్రజానీకం, యువత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఖమ్మం సీటుని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీకి గిఫ్టుగా ఇస్తామని ఖమ్మం జిల్లా యువత ,ప్రజానీకం ముక్తకంఠంతో చెబుతున్నారు.

# పదో తరగతి పవిత్రను ఆశీర్వదించిన ప్రజా గొంతుక రిపోర్టర్

## ప్రత్యేక పూజలు అనంతరం పవిత్ర కు హాల్ టికెట్ అందజేసిన శ్రీకాంత్



మన సాక్షి గొంతుక// ప్రతినిధి మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పెద్ద గోల్కొండ శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ లో పదో తరగతి చదువుతున్నటువంటి పవిత్రను ఆశీర్వదించి హాల్ టికెట్ అందజేయడం జరిగింది చిక్కిరి శ్రీకాంత్

# భువనగిరి పార్లమెంట్ ఎంపి స్థానాన్ని కొమ్మూరి ప్రతాపరెడ్డికే కేటాయించాలి

## కాంగ్రెస్ పార్టీ జనగామ మండల ఉపాధ్యక్షుడు సంకటి యాదగిరి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,డీసిసి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కే భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ జనగామ మండల ఉపాధ్యక్షుడు సంకటి యాదగిరి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజక వర్గంలో గతంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హయాంలో తన స్వంత ఖర్చుతో రిజర్వాయర్ ఏర్పాటు కోసం ప్లానింగ్ చేయించారని,నర్మెట్ట విద్యార్థుల కోసం పాఠశాల భవనాన్ని నిర్మించడం కోసం స్థలాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి కొమ్మూరి అని,స్థానికుడు అయిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఎంపీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలిపారు.జనగామ జిల్లా నుండి ఒక్కసారి కూడా అవకాశాన్ని ఇవ్వలేదని ఈ సారి జనగామ వ్యక్తికి అవకాశం ఇవ్వాలని,స్థానికుడికే స్థానిక సమస్యలపై అవగాహన ఉంటుందని,తద్వార ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని అన్నారు.కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ఎంపీ టికెట్ ఇస్తే కార్యకర్తలు అందరం కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీ తో గెలిపించుకుంటామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలను ప్రజల్లోకి ముందుకు తీసుకెళ్ళేందుకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని,ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులను కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజలకు వివరిస్తున్నారన్నారు.గెలిచినా ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉండే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని ఎంపీగా గెలిపించుకొని మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు.

# జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ







మన సాక్షి గొంతుక / ధుందిగాల్ మండలం/ మేడ్చల్ జిల్లా/ ప్రతినిధి వినోద్ కుమార్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ శంభీపూర్ లో ఈరోజు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి వారి జాతర మహోత్సవ మరియు ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు...ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పాత్రికేయులతో ప్రెస్‌మీట్

- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




మన సాక్షి గొంతుక /పెద్దపల్లి :

భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం లోక్ సభ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమవంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లతో కలిసి జిల్లాలో లోక్ సభ సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహారణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 7 లక్షల 15 వేల 735 మంది ఓటర్లు, 628 మంది సర్వీస్ ఓటర్లు, 53 మంది ఎన్.ఆర్.ఐ ఓటర్లు ఉన్నారని, మన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 1850 పోలింగ్ కేంద్రాలలో మొత్తం 15 లక్షల 92 వేల 996 మంది ఓటర్లు 1395 మంది సర్వీస్ ఓటర్లు, 102 మంది ఎన్.ఆర్.ఐ ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర 840 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర 2291 బ్యాలెట్, 1243 కంట్రోల్ యూనిట్లు, 1264 వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమీషన్ లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. కులం, మతం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు.రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 20 సర్వేలెన్స్ బృందాలను, 21 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, 14 వీడియో సర్వేలెన్సు బృందాలను, 8 వీడియో వ్యూయింగ్ బృందాలు, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల పాటు కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన వెంటనే గడువు లోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు,హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు ఈ సమావేశంలో పాత్రికేయులు, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణను బాధ్యతతో సమర్ధవంతంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/వరంగల్ కలెక్టరేట్/జనగామ (మార్చి,18):

ఎన్నికల నిర్వహణను బాధ్యతతో సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.సోమవారం వరంగల్ కలెక్టరేట్ లో 15-వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.ప్రావీణ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో జయశంకర్ భూపాలపల్లి,వరంగల్, హన్మకొండ,జనగామ జిల్లాల ఎన్నికల రెవెన్యూ,పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించగా ఘన్పూర్(స్టేషన్), పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించి ఆర్వో పరిధిలో చేపడుతున్న ఎన్నికల నిర్వహణ తీరును వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజనగామ జిల్లాలో వరంగల్ -15 (ఎస్సి) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 099-ఘన్పూర్(స్టేషన్), 100-పాలకుర్తి,అసెంబ్లీ సెగ్మెంట్ ల ఎన్నికల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించ వలసి ఉంటుందన్నారు.రోజువారీ నివేదికలు తప్పనిసరిగా అందిస్తామన్నారు.పోస్టల్ బ్యాలెట్ కై అధికారులకు విధులు కేటాయించామని,విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించుకోవలసి ఉందన్నారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణ తీరుపై, ఓటర్ల జాబితా రూపకల్పన పై సమాచారం ఇవ్వ వలసి ఉన్నదన్నారు.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి.టీమ్ లు నియోజకవర్గానికి 3 టీమ్ లు నియమించడం జరిగిందన్నారు.అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా రిసెప్షన్ సెంటర్ లో టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని, పర్యవేక్షిస్తున్నామన్నారు.పార్లమెంటరీ నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నివేదికలను అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు.అంతకుముందు సహాయ రిటర్నింగ్ అధికారులు 099-ఘన్పూర్ నియోజకవర్గం ఆర్డీఓ వెంకన్న,100-పాలకుర్తి నియోజకవర్గం రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా చేపడుతున్న ఏర్పాట్లను వివరిస్తూ ఘన్పూర్ లో 290 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో44 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గుర్తించామని,పాలకుర్తి లో 294 పోలింగ్ కేంద్రాలలో 49 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

5 పోలింగ్ కేంద్రాలు మహిళలకు, దివ్యంగులకు,యూత్ కు ఒక్కొక్కటి చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ పార్లమెంటరీ నియోజక వర్గ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,ఎన్నికల తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఓదెల మండల పరిషత్ సిబ్బంది



**మన సాక్షి గొంతుక ఓదెల :**
నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండల పరిషత్ అధికారి శ్రావణ్ పై ఎంపీపీ చేసిన దాడికి నిరసనగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ నాయకులు ముడికే కిరణ్ ఆధ్వర్యంలో ఓదెల మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి సోమవారం విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు నిబంధన మేరకు పనిచేస్తారని రాజకీయ నాయకుల అనవసర ఒత్తిడి తో పాటు దురాగతాలకు పాల్పడడం సరికాదని హెచ్చరించారు. కోడేరు మండల పరిషత్ అధికారిపై ఎంపీపీ చెప్పుతో దాడి చేయడం చాలా హేయమైన చర్య అని ఖండించారు. కోడేరులో ఎంపీఓ పై జరిగిన దాడికి నిరసనగా తాము భోజన విరామం సమయంలో నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు . ఉద్యోగులు, నాయకులు నిబంధనల మేరకు సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. నిబంధన మేరకు పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులపై నాయకులు దురాగతాలకు పాల్పడడం సరైన చర్య కాదని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి , ఎంపీ ఓ భాస్కర్ , సూపరిండెంట్ శ్రీధర్, తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముత్యాల సందీప్ , జిల్లా ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్ మరియు ఇతర పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ జంగా ని మర్యాదపూర్వకంగా కలిసిన అభిగౌడ్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి ని ఎన్.ఎస్.యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలివేరు అభిగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట పాలకుర్తి నియోజకవర్గ నాయకులు రాజేందర్ నాయక్ మరియు జనగామ పట్టణ అధ్యక్షుడు కార్తిక్, లింగాలగణపురం మండల అధ్యక్షుడు ధీరజ్ గౌడ్,పవన్ పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణ లో పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది

**- జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి.**



**మన సాక్షి గొంతుక దినపత్రిక/ వనపర్తి జిల్లా......**
శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి, అన్నారు ఈ రోజు వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తి, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారంపరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. ఈ రోజు జిల్లా నలుమూలల నుండి మొత్తం 07 ఫిర్యాది దారులు రావడం జరిగినది.
పరస్పర గొడవలు 02
భార్యాభర్తల ఫిర్యాదులు 02
భూ తగాదా ఫిర్యాదులు 03.

# వనపర్తి ప్రెస్ క్లబ్ ను అభినందించిన ఎమ్మెల్యే,!!

**- జర్నలిస్టులకు న్యాయం చేస్తా!!**



**మన సాక్షి గొంతుక దినపత్రిక/ వనపర్తి జిల్లా.......**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి అభినందించారు, సోమవారం నూతన కమిటీ కార్యవర్గం ఎమ్మెల్యే నివాసంలో కలిసి అనేక డిమాండ్ల పైన ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, ఉపాధ్యక్షులు కే రవిశంకర్ గౌడ్, డి, రవి ప్రసాద్ కాటేపాగ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి పవన్, కోశాధికారి రామకృష్ణారెడ్డి తోపాటు కార్యవర్గంలోని అనేకమంది జర్నలిస్టు మిత్రులు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలతో పాటు అక్రిడేషన్ కార్డులో జరిగిన అవకతవకలు అరులైన జర్నలిస్టులకు అందరికీ కూడా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని ఇళ్లస్థలాలు పొందని జర్నలిస్టులకు కొత్తగా ఇండ్ల స్థలాలు మందిర్ చేయాలని గతంలో ఉన్న అక్రిడేషన్ కమిటీ రద్దు చేయాలని, ప్రధాన డిమాండ్ గా పేర్కొన్నారు, ఈ విషయాలను పరిశీలించిన వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులో న్యాయపరమైన సమస్యలను పరిష్కరిస్తానని గతంలో జరిగిన అక్రమాలను పైన విచారణ చేస్తానని, ఈ సందర్భంగా జర్నలిస్ట్ హామీ ఇచ్చారు, అక్రిడేషన్ కమిటీలో కూడా జరిగిన మోసాల పైన తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, గతంలో పనిచేసిన జర్నలిస్టుల ఆటలు అరికట్టాలని జర్నలిస్టుల కోరిక మేరకు నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల డిమాండ్ మేరకు వనపర్తి ఎమ్మెల్యే స్పందించడం అభినందనీయమని వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు కే. రవిశంకర్ గౌడ్, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు, అతి తొందరలోనే ప్రెస్ క్లబ్ కమిటీతో తాను స్వయంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి సూచనలు సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, ఎమ్మెల్యే హామీ పట్ల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు సకాలంలో హాజరుకోవడం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మంథని మున్సిపల్ చైర్మన్‌గా పెండ్రు రమాదేవి



**మన సాక్షి గొంతుక/మంథని/మార్చ్ 18**
ఎంతో ఉత్కంఠ మధ్య దాదాపు రెండు నెలలు కొనసాగిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్ అవిశ్వాస రాజకీయాలకు నూతన పాలకమండలి ఎన్నికకు నేడు తెరపడింది. మంథని మున్సిపాలిటీ హస్త గతమైంది. మంథని మున్సిపల్ చైర్ పర్సన్ గా రెండు వైస్ చైర్మన్ గా శ్రీపతి బానయ్య లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మంథని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి చే నియమించబడిన అధికృత అధికారి వి. హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గత నెల 16న టిఆర్ఎస్ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ల పై అవిశ్వాస తీర్మానం పెట్టి తొలగించారు. మున్సిపల్ కార్యాలయంలో ఈ ఎన్నికకు సంబంధించి మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున్ అన్ని ఏర్పాట్లు ను పూర్తి చేశారు. మంథని మున్సిపల్ లో మొత్తం 13 వార్డు కౌన్సిలర్లు ఉండగా తొమ్మిది మంది కౌన్సిలర్ల మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన పెండ్రు రమాను కౌన్సిలర్లు చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు. అనంతరం చైర్పర్సన్ ఎన్నికకు గాను 13వ వార్డు కౌన్సిలర్ పెండ్రు రమ పేరును ఒకటో వార్డు కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి చైర్ పర్సన్ గా ప్రతిపాదించగా 12వ వార్డు కౌన్సిలర్ వేముల లక్ష్మి బలపరచగా రెండు రమా మంతెన మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదుపరి వైస్ చైర్ పర్సన్ ఎన్నికకు గాను పదో వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి బాలయ్య ను తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంత రావు వైస్ చైర్ పర్సన్ గా ప్రతిపాదించగా 11వ వార్డు కౌన్సిలర్ వడ్లకొండ రవి బలపరచగా శ్రీపతి బాలయ్య మంథని మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు ఎన్నికైన చైర్పర్సన్ వైస్ చైర్మన్ శ్రీపతి బాలయ్య లతో మంథని ఆర్డీవో ఎన్నికల అధికారి వి. హనుమ నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ఎన్నికలో కౌన్సిలర్ సభ్యులు గుండా విజయలక్ష్మి, కూర లింగయ్య, నక్క నాగేంద్ర, కొట్టే పద్మ, చొప్పకట్ల హనుమంత రావు, వడ్లకొండ రవి, వేములక్ష్మిలు హాజరైనారు. ప్రమాణ స్వీకరణ అనంతరం కాంగ్రెస్ నాయకులు బానసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో మంథని సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.




## శానంపూడి సైదిరెడ్డిని మర్యాదపూర్వకం గా కలిసిన డాక్టర్ రవికుమార్ నాయక్

**మన సాక్షి గొంతుక //నల్లగొండ**
నల్లగొండ జిల్లా బిజెపి పార్టీ ఆఫీసులో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని మర్యాదపూర్వకంగ కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికుమార్ నాయక్,బిజెపి రాష్ట్ర నాయకులు మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి,మరియు భువనగిరి ప్రబారి,పోతేపాక సాంబయ్య , మరియు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి ఎంపి స్థానాన్ని కొమ్మూరి ప్రతాప రెడ్డి కి కేటాయించాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం:**
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,డీసిసి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కే భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజక వర్గంలో గతంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హయాంలో తన స్వంత ఖర్చుతో రిజర్వాయర్ ఏర్పాటు కోసం ప్లానింగ్ చేయించారని,నర్మెట్ట విద్యార్థుల కోసం పాఠశాల భవనాన్ని నిర్మించడం కోసం స్థలాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి కొమ్మూరి అని,స్థానికుడు అయిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఎంపీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలిపారు.జనగామ జిల్లా నుండి ఒక్కసారి కూడా అవకాశాన్ని ఇవ్వలేదని ఈ సారి జనగామ వ్యక్తికి అవకాశం ఇవ్వాలని,స్థానికుడికే స్థానిక సమస్యలపై అవగాహన ఉంటుందని,గెలిచినా ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉండే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని ఎంపీగా గెలిపించుకొని మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు.

## గృహిణి అదృశ్యం



**మన సాక్షి గొంతుక/ మనోహరాబాద్ 18మార్చ్**
ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిన ఓ గృహిణి కనిపించకుండా పోయిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో చోటుచేసుకుంది.కూచారం గ్రామానికి చెందిన నందిని వివాహము బిజిలిపూర్ గ్రామానికి చెందిన ఉపేందర్ తో సుమారు మూడు నెలల క్రితం వివాహం జరిగింది.ఆమె ఆరోగ్యం బాగాలేక 20 రోజుల క్రితం తన తల్లిదండ్రుల వద్దకు వచ్చింది.అయితే వారం రోజుల క్రితం ఆమెను తీసుకపోయే విషయంలో భర్త,అత్తమామలు కూచారం గ్రామానికి వచ్చి గొడవపడగా,పెద్దల సమక్షంలో మాట్లాడి తన బిడ్డను పంపుతానని ఆమె తండ్రి వారితో చెప్పారు.ఈనెల 16న తండ్రి పంచాయతీ విషయమై ఉదయం తన సడ్డకుని వద్దకు పోయి మధ్యాహ్నం ఇంటికి వచ్చే సరికి తన కూతురు కనిపించలేదు.భార్యను అడగగా బయటకు వెళ్లినట్లు ఆమె తెలిపింది.ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ గా ఉండడంతో తెలిసిన వారి వద్ద వాకబు చేసిన ప్రయోజనం లేకపోయింది.చామన ఛాయ రంగుతో 5 అడుగుల ఎత్తును కల్గిన ఆమె బయటకు వెళ్ళినప్పుడు మెరును కలర్ టాప్ నలుపు రంగు ప్యాంటు ధరించినట్లు తండ్రి తెలిపారు.నందిని తండ్రి రాములు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.

RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక


మంగళవారం 19 మార్చి 2024





## సోనాల్.. సమ్‌థింగ్ స్పెషల్

సోషల్ మీడియాల్లో స్పీడ్ చూపించే కథానాయికల్లో సోనాల్ చౌహాన్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. రెగ్యులర్ గా ఈ బ్యూటీ ఫ్యాషన్ ఈవెంట్లు, ఫోటోషూట్లతో ఇన్ స్టా అభిమానులకు టచ్ లో ఉంది. తాజాగా లాక్మే ఫ్యాషన్ వీక్ 2024 ఈవెంట్లో సోనాల్ గుబులు రేపే ఫోజులు కుర్రకారు కంటికి కునుకుపట్టనివ్వని ట్రీట్ గా మారాయి. ఈవెంట్లో వన్ ఇన్ఫినిట్ కోసం సోనాల్ 5వ రోజున సెజల్ శారీతో వేదికపై ప్రదర్శించారు. దీనికి వన్ ఇన్ ఫైనైట్, రిలయన్స్ బ్రాండ్స్ లిమిటెడ్, అల్టిమేట్ ఫేస్ డెఫినేషన్ అంటూ హ్యాష్‌ట్యాగుల్ని జోడించారు. ప్రస్తుతం సోనాల్ ర్యాంప్ వాక్ కి సంబంధించిన వీడియో లాక్మే ఫ్యాషన్ వీక్ ఇన్ స్టాలో షేర్ చేయగా అది వైరల్ గా దూసుకెళుతోంది. సాంప్రదాయ డిజైనర్ లో సోనాల్ సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోందంటూ యూత్ కామెంట్లు చేస్తున్నారు.



## మనసుపడ్డవాడి మీద మాట పడనివ్వ!

ఇలియానా డి క్రూజ్ ఇటీవలే బిడ్డకు తల్లి అయిన సంగతి తెలిసిందే. విదేశీ బోయ్ ఫ్రెండ్ మైఖేల్ డోలన్ తో అనుబంధంలో జన్మించిన మగ బిడ్డ కోవా ఫీనిక్స్ డోలన్ తమ ఇంట అవధుల్లేని ఆనందానికి కారణం అయ్యాడని ఇలియానా మురిసిపోతోంది. ప్రసవానంతర జీవితంలో ఎదురయ్యే సవాళ్లను .. భాగస్వామి మైఖేల్‌తో తన బంధం, అతడి నుంచి సపోర్ట్ ఎలాంటిదో కూడా ఇలియానా చర్చించింది. గత ఇబ్బందులను అధిగమించిన తనకు తన కుటుంబానికి డోలన్ అండగా నిలిచాడని కితాబిచ్చేసింది. 2023లో ఇలియానా డిక్రూజ్ మైఖేల్ డోలన్ తమ మొదటి మగబిడ్డ కోవా ఫీనిక్స్ డోలన్‌ను ప్రపంచంలోకి స్వాగతించారు. అప్పటి నుండి మాతృత్వంలో సరిగమల గురించి తన అభిమానులతో ఇల్లీ అప్‌డేట్‌లను పంచుకుంటోంది. ప్రస్తుతం తన భాగస్వామి మైఖేల్ .. బిడ్డ కోవాతో కలిసి అమెరికాలో నివసిస్తున్న ఇలియానా తాను గర్భధారణ సమయంలో తిరిగి నటనను కొనసాగించాలని మొదట అనుకున్నానని, అయితే కొన్ని సమస్యల వల్ల విరామం తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించింది. తన గర్భధారణ సమయంలో నిరంతరం మద్దతునిచ్చినందుకు తన తల్లికి, మైఖేల్ కు కృతజ్ఞతలు తెలిపింది. తన ప్రసవానంతర డిప్రెషన్ గురించి నిక్కచ్చిగా మాట్లాడిన ఇలియానా.. ఈ దశ ఉంటుందని స్త్రీని ఏదీ సిద్ధం చేయలేదని తన అనుభవాన్ని చెప్పింది. తమ మధ్య మూడో వ్యక్తి వల్ల మేఖేల్ ని కోల్పోతున్నానని కూడా ఇలియానా అంది. మే 2023లో పెళ్లి జరిగే అవకాశం ఉందా? అని ప్రశ్నించగా.. ఇలియానా ఆ సీక్రెట్ గురించి ప్రస్తావించలేదు. పబ్లిక్ స్క్రూటినీతో గత ప్రతికూల అనుభవాలను ప్రస్తావిస్తూ.. తన సంబంధాన్ని బహిరంగంగా చర్చించడానికి సంకోచించానని అంగీకరించింది. నా గురించి చెప్పే వాటిని నేను మేనేజ్ చేయగలను. కానీ నా భాగస్వామి లేదా నా కుటుంబం గురించి చెత్తగా మాట్లాడటం నాకు సౌకర్యం అనిపించదు! అని అసహనం వ్యక్తం చేసింది. మళ్ళీ ఇన్నాళ్ళకు మైఖేల్‌పై తన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ.. అతడు ఎంతో మనోహరమైన వ్యక్తి అని అన్నారు. అతడి నుంచి అద్భుతమైన మద్దతు లభించిందని తెలిపింది. మైఖేల్‌ని కలవడం నా అదృష్టం. అతడు నా సినిమాల పాటల గురించి తెలుసుకుని, పాటలో సాహిత్యాన్ని కూడా తెలుసుకుని మరీ అతడు పరిచయం పెంచుకోవడం ఆసక్తిగా అనిపించిందని ఇలియానా తెలిపింది. మొత్తానికి ఇలియానాను బాగా అర్థం చేసుకున్న ప్రియుడు మైఖేల్ అని ఇప్పుడు అందరికీ అర్థమవుతోంది. ఆయన గురించి ఇలియానా ఇప్పుడిప్పుడే మనసు విప్పి మాట్లాడుతోంది.





## రాశి ఎలిజబెత్ టేలర్

అందాల రాశీ ఎలిజబెత్ టేలర్ లా.. బ్రిటీష్ మహారాణిలా కనిపిస్తోంది కదూ? ఈ రెట్రో లుక్ చూడగానే బోయ్స్ వ్వావ్ అనకుండా ఉండలేరు. ఒకప్పటి రాణుల రాజసం దర్పం రాశీలో కనిపిస్తోంది. తాజాగా రాశీ షేర్ చేసిన ఫోటోషూట్ లో తన లుక్ గురించి తనే ఒక వ్యాఖ్యను కూడా జోడించింది. విత్ ఏ సైడ్ ఆఫ్ ఓల్డ్ హాలీవుడ్ గ్లామ్.. అనే కొటేషన్ ని దీనికి అటాచ్ చేసింది. అంటే తన రూపం పాత హాలీవుడ్ గ్లామర్ క్వీన్స్ స్ఫూర్తితో తీర్చిదిద్దినది అని నిజాయితీగా అంగీకరించింది. దానికి తగ్గట్టుగానే రాశీ ఫోటోషూట్ ని డిజైన్ చేసారు ఫోటోగ్రాఫర్. అయితే రాశీకి తెలియని విషయం ఏమంటే.. తనను ఒక యాంగిల్ లో చూస్తుంటే టైటానిక్ షిప్ లో యువ రాణిలా కనిపిస్తోంది. ఒకవేళ అదే టైటానిక్ షిప్ పై కేట్ విన్ స్లెట్ కి స్వయంగా ఒక సిస్టర్ ఉండి ఉంటే అది రాశీలా ఉంటుంది అని కూడా గెస్ చేస్తున్నారు బోయ్స్. ఏది ఏమైనా రాశీ అందచందాలకు ఫిదా కని వారే లేరు.

## నేరేడు పళ్లు... నీ నీలాల కళ్లు

నేరేడు పళ్లు.. అంటూ ఒక ప్రముఖ సినీకవి శ్రీయ అందమైన కళ్లను చూసి పాట రాసాడు. ఆ పాట ఆ ఆల్బమ్ కే హైలైట్ గా నిలిచింది. వెంకటేష్ 'సుభాష్ చంద్రబోస్' చిత్రంలో నేరేడు కళ్లతో శ్రీయ ఎంతగా కవ్వించిందో అభిమానులు మరువలేనిది. ఇకపోతే తన భర్తతో కలిసి పబ్లిక్ వేదికలపై ఎలాంటి భేషజం లేకుండా సరసమాడే శ్రీయ తనలోని బోల్డ్ యాంగిల్ ని ఎప్పటికీ విడిచిపెట్టడం లేదు. ఇప్పుడు అందమైన చీరలో అంతే అందంగా నేరుడు కళ్లను తిప్పుతూ ఫోటోల కోసం ఫోజులిచ్చింది. పింక్ ఛమ్కీల బ్లౌజు, దానికి కాంబినేషన్ గా లైట్ పింక్ శారీని ధరించిన శ్రీయ క్రీగంటి చూపులతో గుచ్చేస్తోంది. డిజైనర్ లుక్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నేరేడు కళ్లతో సూటిగా చూస్తూ చంపేస్తోంది. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోగ్రాఫ్ వెబ్ లో వైరల్ గా దూసుకుపోతోంది.




## బ్లాక్ లో దిశ సునామీ..

దిశా పటానీ తన అభిమానులను ఎప్పుడూ తనదైన ఫ్యాషన్ సెన్స్ తో ఆశ్చర్యపరుస్తుంది. కెల్విన్ క్లెయిన్ ప్రకటనలలో బోల్డ్ లుక్ లేదా రెడ్ కార్పెట్ ఈవెంట్లలో స్టన్నర్ గా నిలుస్తుంది. పోటీలో ఎదురే లేని స్టన్నింగ్ డ్రెస్సింగ్ స్టైల్‌తో పదికి పది స్కోర్ చేయడం తనకే చెల్లింది. ఇప్పుడు మరోసారి దిశా పటానీ తన కొత్త ఫోటోషూట్ ని షేర్ చేయగా ఇది క్షణాల్లో అంతర్జాలంలోకి దూసుకెళ్లింది. ఈసారి బ్లాక్ డ్రెస్ లో దిశా ఎంతో హాట్ గా కనిపించింది. బ్లాక్ టూ పీస్ లో కనిపించిన దిశా సొగసైన శరీరం, భంగిమ ఎక్స్‌ప్రెషన్స్ పరంగా అద్భుతంగా కనిపించింది. దిశా అందమైన రూపాన్ని చూసి అభిమానులు మంత్ర ముగ్ధులయ్యారు.